ఆదివారం : తెలంగాణ
17 మే 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

ఘనంగా యాదన్న 64వ జన్మదిన వేడుకలు..

చేవెళ్ళ మే 16(నినాదం):

జనహృదయనేత శాసనసభ్యులు కాలే యాదయ్య 64 వ జన్మదిన వేడుకలను చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు,పార్టీ శ్రేణులు, చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కేజిఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా శాసనసభ్యులు కాలే యాదయ్య స్థానిక నాయకులు ప్రజలు పార్టీ శ్రేణులతో కలిసి, చేవెళ్ల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందారు.. అనంతరం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని షాబాద్ ఎక్స్ రోడ్ నుంచి ర్యాలీగా వచ్చి మహిళీలకు పూలమాలలు వేశారు. అనంతరం కెసిఆర్ గార్డెన్లో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.. హైదరాబాద్ నగరంలోని కాంటినెంటల్ హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఆరోగ్యవంతమైన యువకులు పార్టీ శ్రేణులు చురుకుగా రక్తదాన శిబిరంలో పాల్గొని, రక్తదానం చేశారు.. అనంతరం జన్మదిన వేడుకల్లో పాల్గొని 64వ

జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి కుటుంబ సభ్యులకు పార్టీ శ్రేణులకు, యువకులకు యువకులకు ప్రజలకు అభిమానులకు తినిపించారు. అనంతరం చేవెళ్ల నియోజకవర్గం వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ అత్యధిక ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందిస్తూ వారికి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు శుభకాంక్షలు తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి సంబరాలు జరిపారు. జన్మదినాన్ని పురస్కరించుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ, పలువోట్ల రక్తదాన శిబిరాలు కూడా ఏర్పాటు చేసి యువత సేవా కార్యక్ర మాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భం గా పలువురు నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ ముందుంటారని కొనియాడారు. అభివృద్ధి పనులతో నియోజకవ ర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చా రని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఆయన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షిం చారు. జన్మదిన వేడుకల్లో మహిళలు, యువ కులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందో త్సాహాల మధ్య కార్యక్రమాలను విజయ వంతం చేశారు. అభిమానులు "హ్యాపీ బర్త్‌డే ఎమ్మెల్యే గారు" అంటూ నినాదాలు చేస్తూ సందడి చేశారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలు ఉత్సాహభరిత వాతావరణం లో ఘనం గా జరిగాయి. ఈ కార్యక్రమంలో వివిధ మున్సి పాలిటీల చైర్మన్లు వైస్ చైర్మన్లు కౌన్సి లర్లు, మాజీ జెడ్పిటిసిలు ఎంపీటీసీలు, సీఏసీఎస్ చైర్మన్లు వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు ప్రజా ప్రతినిధులు కార్యక రర్లు, యువకులు భారీగా పాల్గొన్నారు.

పెంచిన పెట్రోల్ ,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి

సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి

హుజూర్ నగర్,మే 16 (నినాదం)

పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని,కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ లో ర్యాలీ, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి, సిపిఎం కార్యవర్గ సభ్యులు శీలం శ్రీను,శేషాలు మురళి,చిన్నం వీరమల్లు,పాతం వెంకటనారాయణ, పిల్లల నాగేశ్వరరావు,శేషాలు వీరస్వామి,పాతం వీరయ్య, ఎంగా వెంకటి,మునిని శంభయ్య,ధరావత్ వెంకటేష్ నాయక్,గణవరపు శ్రీను, తంగిళ్ళ గోవరాజు,వట్టికాటి విజయ్,గుగ్గిళ్ల నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

తాసిల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ భారీ ధర్నా

చింతపల్లి, మే 16(నినాదం)

కేంద్ర ప్రభుత్వం పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం భారీ ధర్నా, నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపుతో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ర్యాలీ చేపట్టి అనంతరం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి పోలె వెంకటయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను విపరీ తంగా పెంచుతూ పేద, సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, మండల కార్యవర్గ సభ్యులు వేములు బుచ్చయ్య, ఎనికే కరుణ్కుమార్, యువ జన నాయకులు మిడిదొడ్డి రామకృష్ణ, గండిపల్లి జితేంద్ర , ఆయితపాక నైదులు, సహాయ కార్యదర్శి గుమ్మల్ల జితేంద్ర, నరసింహ వింజమూర్, యాదాల శ్రీకాంత్, కురుమేడు కృష్ణయ్య, బాలమల్లేష్, సహాయ కార్యదర్శి ఈద కిష్టయ్యర్, ఐజప్పైవర్ పాచ, ముర్రం దశరథం, పోలోజి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య కళ్యాణం

హుజూర్ నగర్ (పరువపల్లి) మే 16 (నినాదం)

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం, మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యారాధనలు, నిత్య హోమములు జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభచార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి, ఆంజనేయ చార్యులు వార్లచే శాస్త్రోక్తముగా నిర్వహించబడినవి. దేవాలయం ఆవ్యదానంలో 250మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగినది.

చైన్ స్నాచింగ్ ఇద్దరు నిందితుల అరెస్ట్

30 గ్రాముల బంగారు గొలుసు స్వాధీనం

డీఎస్పీ శివరాం రెడ్డి

నల్లగొండ, ప్రతినిధి మే 16(నినాదం):

తిప్పర్తి మండలం ఎర్రగర్రగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ కేసును సీసీఎస్ పోలీసులు, తిప్పర్తి పోలీసులు సంయుక్తంగా ఛేదించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి తెలిపారు. వీరిలో ఒకరు మైనర్ బాలుడు ఉన్నట్లు వెల్లడించారు.డీఎస్పీ వివరాల ప్రకారం.. తిప్పర్తి మండలం ఎర్రగర్రగూడెం గ్రామ కేంద్రంలోని మురిపెట్టు కింద కూర్చున్న చింతమల్ల సత్యమ్మ (70) అనే వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గొలుసును ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైన్ మోటార్‌సైకిల్‌పై వచ్చి తెంపుకుని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు తిప్పర్తి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు ఛేదన కోసం నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో, సీసీఎస్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందం, తిప్పర్తి ఎస్సై వి. శంకర్ ఆధ్వర్యంలో మరో బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని

వినియోగించి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, శుక్రవారం ఉదయం సమ్మర్యాన సమాచారం మేరకు సకిరేకల్ - - తిప్పర్తి రోడ్డుపై వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో బైన్ బైక్‌పై వస్తున్న ఇద్దరు అనుమానితులు పోలీసులను చూసి పారిపోవడానికి యత్నించగా, వెంటాడి పట్టుకున్నారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన సుమారు 30 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.బాలాజ పాలచంద్ర (ప్రసాద్, ఒక మైనర్ బాలుడు.వేసవికాలంలో గ్రామాల్లో నేరస్తులు సంచారం పెరిగే అవకాశమున్నం దున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ ఆస్తులను రక్షించుకోవాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకుంటే ఇలాంటి నేరాలను తగ్గించ ఛేదించేందుకు ఉపయోగపడు తుందని తెలిపారు. కేసును ఛేదించిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ జితేందర్ రెడ్డి, తిప్పర్తి ఎస్సై వి. శంకర్, హెడ్ కానిస్టేబుల్స్ మిర్యాలపర్వత్ గిరి, నాగార్జున ప్రసాద్, పుష్పగిరి, పవన్ పాషా, శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్స్ నరేష్, శివరాజ్, సాయి దస్తగిరి, రామ్ రెడ్డిలను డీఎస్పీ అభినందించారు.

కబ్జాచేసి కలర్ ఎగురావేస్తున్న పామిరెడ్డిపల్లి సర్పంచు

అమరచింత, మే 16, (నినాదం):

మనపర్తి జిల్లా అమరచింత మండలం పామిరెడ్డి పల్లి గ్రామంలో సర్వే నెంబర్ 7/ఆ లో ప్లాట్ నెంబర్ 66,67 నందు ఆరే గ్రామానికి చెందిన తిరుమలాపురం బాలయ్య (ఎమిండి బాలయ్య) తన ఇంటి ముందు ఉన్న ప్లాట్స్ తో పాటు పక్కన్నే ఉన్నటువంటి రహదారిని కబ్జా చేసిన ఘనుడు,కబ్జాకు గురైన ప్లాట్స్ యజమాని వెళ్లి అడగా దురుసుగా ప్రవర్తించడమే కాకుండా అసభ్యపదజాలంతో దూషిస్తున్నాడు. దీని విషయం మై బాధితుడు 2023 సంవత్సరంలో కోర్టును ఆశ్రయించగా బాధితుడి వైపు తీర్పు రావడంతో కోర్టులో రాజీమార్గంతో బయటపడ్డ సర్పంచు బయటకి రాగానే సర్పంచు బుద్ధి చూయిస్తు బాధితుడి పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడు. కబ్జాలు చేసికొని సర్పంచు చేలాసహకంమైన గృహం నిర్మాణం చేసుకొని బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. ఇలాంటి సర్పంచు పై పనపర్తి జిల్లా పంచాయతీ రాజ శాఖ తగు చర్యలు తీసుకోని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. న్యాయం జరగని పక్షంలో మానవ హక్కుల సంఘం సా ఆత్యయించడానికి కూడ వెనకడుగు వేయమంటున్న బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.

గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతమే లక్ష్యం

అశ్వాపురం, మే 16 (నినాదం):

పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో అత్యధిక సంఖ్యలో సిపిఐ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్సీ సాలీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం అశ్వాపురం మండలంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మండల కార్యవర్గ సభ్యులు తనమల్ల బవన్ నాయి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సీ సాలీర్ పాషా మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ నిరంతరం పోరాడుతోందని అన్నారు. కార్మిక, కర్షక, రైతు, విద్యార్థి, మహిళా, యువజన సంఘాలను మరింత బలోపేతం చేస్తూ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధిలో సిపిఐ పాత్ర కీలకమని, గతంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, జెడ్పీటీలు, ఎంపీటీలు, సొసైటీ చైర్మన్లను గెలిపించిన చరిత్ర సిపిఐకే ఉందన్నారు.అలాగే రాష్ట్ర

కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వర్లు మాట్లాడు తూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను బలహీన పరిచే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో దిన్న, సన్నటా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేయాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రాథమిక సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ఏఐటీయూసీ నాయకులు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గొండ్రియాల గ్రామంలో హైమాక్స్ లైట్ల ఏర్పాటు

కోదాడ,మే 16(నినాదం):

ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మంజూరుతో అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామంలో రూ.2 లక్షల నధులతో హైమాక్స్ లైట్ల ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రధాన జంక్షన్ వద్ద లైట్లను ఏర్పాటు చేసి ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహిం చారు. గ్రామంలో రాత్రి వేళల్లో రహదారి భద్రత, ప్రజల సౌకర్యం దృష్ట్యా ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కలకొండ లచ్చయ్యతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉడుతకు ప్రాణం పోసిన వైద్యులు

కోదాడ,మే 16(నినాదం):

కోదాడలో గాయపడిన ఒక ఉడుతను షేక్ అమీర్ కుటుంబం పశువైద్యశాలకు తరలించి మానవతను చాటుకుంది. పశు వైద్యాధికారి డా. పి. సింధుజ్య ఉడుతకు సకాలంలో చికిత్స అందించి, సరాల నొప్పుల మందులు ఇచ్చారు. కాళ్ల చలనం మెరుగయ్యేలా సంరక్షణ చర్యలు సూచించారు. ఉడుత ప్రాణాలు కాపాడిన వైద్య సిబ్బంది రాజా, చంద్రకళలను, అమీర్ కుటుంబాన్ని స్థానికులు అభినందించారు.

ఘనంగా ఉచిత మెగా కంటి శిబిరం

వెల్దండ, మే16 (నినాదం):

శనివారం నాడు సర్వాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి ఆధ్వర్యంలో వెల్దండ మండల కేంద్రంలోని బాలాజీ గార్డెన్స్‌లో ఉచిత మెగా కంటి శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వైద్య బృందం పాల్గొని ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరానికి హాజరైన ప్రజలకు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు వైద్యులకే ప్రత్యేక సలహాలు అందజేశారు. అవసరమైన వారికి అద్దాలు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, వృద్ధులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ అవకాశాన్ని 800 మందికి పైగా వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం, తమకు అత్యంత ముఖ్యమని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, అందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి, ఎంపీల ఆశీర్వాదం తీసుకున్న గుజ్జర్లపూడి

ఖమ్మం, మే 16(నినాదం):

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి ని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా నియమించబడిన గుజ్జర్లపూడి రాంబాబు కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నేతలు టిసిసిని డైరెక్టర్ మేకల పల్లి బాబు యాదవ్, టిపిసిసి మెంబర్ పుస్కురాయల వీరభద్రం, జిల్లా కార్యదర్శి షేక్ పతే సుహచ్చుల్,పఠాన్ మహేంబర్,కోటంకూరి శివయ్య, ఏపీసీసీ అధ్యక్షుల ధనయా కుల హనుమంతరావు ఇల్లందు ఎఎంసీ డైరెక్టర్ గట్లు నాయక్ తో కలిసి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ మనుగడకు చిత్తశుద్ధితో పనిచేయాలని, వచ్చాల కతీతంగా పార్టీని

అభివృద్ధి చేయాలని, ఎప్పటికప్పుడు పార్టీ పెద్దల యొక్క సలహాలు సూచనలు స్వీకరించి మీ అభ్యర్థనను నిర్వహించాలని, సూచించారు. మీరు ఇచ్చిన భాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని, ఎప్పటికప్పుడు మీ సలహాలు స్వీకరిస్తామని, పార్టీ మనుగడ కోసం కృషి చేస్తామని రాంబాబు తెలిపారు.

దంతాల వంశీ చిత్రపటానికి మాజీ మంత్రి అజయ్ నివాళులు

ఖమ్మం, మే 16(నినాదం):

ఖమ్మం ప్రకాష్ నగర్ కు చెందిన దంతల వెంకటప్పయ్య కుమారుడు దంతల వంశీ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. అజయ్ వెంట దదాల రఘు, కోప్పుర నరసింహారావు,కోటి లింగయ్య,పాలబుగు పాపారావు,ఎర్రా అప్పారావు, బ్లిషజీకృష్ణ, సాగర్, శివ, ఆశోక్, వెంకటేశ్వర్లు, పాటు శరత్, కుమ్మరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మనవడిని కాపాడబోయి ప్రాణాలు కోల్పోయిన తాత

మిర్యాలగూడ మే 16(నినాదం):

మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామ శివారులో శనివారం హృదయ విదారక ఘటన జరిగింది.

ఆడుకుంటూ వెళ్లి ప్రమాదవశాత్తు బోరు గుంతలో పడిపోయిన నాలుగేళ్ల చిన్నారి అభిలాష్ నా మనవడిని కాపాడాలంటూ ప్రాణాలను పణంగా పెట్టి బోరు గుంతలోకి దిగిన తాత కంటు వెంకన్న, అయితే లోతైన బోరు గుంతలో తలకిందులుగా పడి ఊపిరాడక ఇద్దరూ ఇరుక్కుపోవడంతో గ్రామంలో ఒక్కసారిగా భయాందోళనలకు గురై స్థానికుల కేకలతో అప్రమత్తమై మిర్యాలగూడ రూరల్ పోలీసులకు సమాచారమివ్వగా గ్రామస్థులు, పోలీసు రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి పరుగులు తీసి ప్రాణాలను తెగ్గించుకుంటూ ఈ కార్యక్రమంలోకి దిగారు. ఎంతసేపటికీ బయటకు తీసిన పోలీసులు. అయితే అప్పటికే తీవ్ర అస్వస్థతకు గురైన వెంకన్న పరిస్థితి విషమించడంతో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో వెంకన్న మరణించారు. మనవడి కోసం ప్రాణత్యాగం చేసిన తాత సంఘటనతో ఉట్లపల్లిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామమంతా కన్నీరుమున్నీరుగా విలపించారు. ఏరియా ఆసుపత్రిలో వెంకన్న మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. సహాయక చర్యలు (రెస్క్యూ) చేపట్టి ప్రాణం కాపాడిన రూరల్ ఎసిఐ ఎం.లక్ష్మయ్య, పోలీసులను ప్రజలు

ప్రశంసించారు. కంటు వెంకన్న తన పాలం దగ్గరకు మనవడు అభిలాష్ మనవరాలతో కలిసి వెళ్ళగ. బోరు కేసింగ్ పైపు మనవడు గుంటలోకి పడగా తనని చూసి సమయంలో తలకిందులుగా కంటు వెంకన్న గుంటలు పరదంతో తీవ్ర అస్వస్థత గుర్తి అంబులెన్స్ లో తరలిస్తుండగా కన్నుమూయడం విషాదానికి గురి చేసింది పార్టిన డేహానికి యాద్గార్ అప్పి పిసిఎం గ్రామ శాఖ కార్యదర్శి వస్సుల నాల్గం, సిపిఎం మండల కమిటీ సభ్యులు కన్నెకంటి రామకృష్ణ, సీఐటీయూ నాయకులు రామచారి, సభ్యులు, పార్టిన డేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన ఆత్మకు అంతి శేషకాలాని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, కుటుంబానికి ధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి ఘన స్వాగతం

మే 18న భారీ బైక్ ర్యాలీ, అఖిలపక్ష సన్నాహ సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా హాజరుకావాలి

కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ పిలుపు

కరీంనగర్, మే 16(నినాదం)

తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మే 18న తొలిసారిగా కరీంనగర్ జిల్లాకు రానున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగత ఏర్పాట్లు చేపట్టినట్లు కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఎస్సీఆర్ విభాగం నుంచి ఇందిరా గార్డెన్స్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఇందిరా గార్డెన్స్‌లో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు దా. మేడిపల్లి సత్యం, దా. కవ్వంపల్లి సత్యనారాయణ, విజయ రమణరావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, దా. సంజయ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు.కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఫ్లాగ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.